# 10 సారా బట్టీలు ధ్వంసం

మారేడుమిల్లి, సెప్టెంబరు 13 (న్యూస్‌టుడే): మారేడుమిల్లి ప్రాంతంలో సుమారు రెండు వందల మంది రైతు కూలీసంఘం కార్యకర్తలు పది సారా బట్టీలపై ఇటీవల దాడిచేసి ధ్వంసంచేశారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన కుందాడ, గుజ్జుమామిడివలస గ్రామాల సర్పంచులు శ్రీ కె. సంకురుదొర, శ్రీ సూర్యనారాయణరెడ్డిలను, వాలమూరు గ్రామనాయకుడు శ్రీ లింగాలరెడ్డిని మారేడుమిల్లి పోలీసులు శనివారంనాడు అదుపులోనికి తీసుకున్నారు. ఆరోజు మధ్యాహ్నం మారేడుమిల్లి విచ్చేసిన ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు ఆఫీసరు డాక్టరు పి.వి. రమేష్ దృష్టికి కొంతమంది గిరిజనులు అరెస్టుల విషయాన్ని తెచ్చారు. ఆయన వెంటనే ఎస్.ఐ.ను పిలిపించి అరెస్టుచేసిన వారిని విడిచిపెట్టాలని ఆదేశించారు. ధ్వంసమైన సారా, ఊటిశరాల విలువ 20వేల రూపాయలు ఉంటుందని తెలిసింది.